
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 02 డిసెంబర్ 2025

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ





- దామాజీపల్లె లో ఉదయం 6 గంటలకే ఇంటి వద్ద కే పెన్షన్
- రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా సంక్షేమాన్ని మరువం
- వయోవృద్ధులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



చెన్నెకొత్తపల్లి, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం చెన్నెకొత్తపల్లి మండలం దామాజీపల్లి లో సోమవారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను దామాజిపల్లె లో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఇల్లు ఇల్లు తిరుగుతూ ఇంటి వద్దకే వెళ్లి వికలాంగులకు, వయవృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ ఒకటవ తేదీన పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఏపీ తప్ప ఎక్కడా లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేస్తూ వారి స్పందన అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడి సంక్షేమ పథకాలు ఏవి అందుతున్నాయి.ఇంటి వద్దకే వచ్చి అందజేస్తున్నారా లేదా వంటి అంశాల గురించి ఆరా తీశారు.ఒకటవ తేదీ వచ్చిందంటే పింఛన్ దారుల ఇంటిలో ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఒక ముఖ్యమంత్రి నేరుగా పేదవాడి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్నారంటే.. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటన్నది అర్థం చేసుకోవచ్చన్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనతని ఆమె అన్నారు. దీంతోపాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల నిత్యం బస్సుల్లో ప్రయాణిస్తున్న ఒక్కో మహిళకు 3వేల రూపాయలు ఆదా అవుతోందన్నారు. దీనిపై ఎక్కడ చూసినా మంచి స్పందన కనిపిస్తోందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం కింద 14 వేల రూపాయల సాయం అందిందన్నారు. మరో 6వేల రూపాయలు రైతులకు త్వరలోనే అందజేస్తామన్నారు. రంజాన్ కు ముందే ఒక్కో మసీదుకు లక్షా 82వేల రూపాయలు.. ఈ ప్రభుత్వ అందించిందన్నారు. గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. త్వరలో ఆ పనులు చేపడుతామన్నారు. ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని.. ఇందుకోసం స్థల సేకరణ చేయాలని.. రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు

# "ఎయిడ్స్ నియంత్రణ అందరి భాద్యత "డి యం ఎచ్ ఓ.డా ఈ బి దేవి





అనంతపురం, డిసెంబరు 01 (ఆనంత ప్రభ)
ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి సప్తగిరి సర్కిల్ వరకు భారీ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది.

ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీ ఎన్ రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యలో హెచ్ఐవి నియంత్రణ కు జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఈరోజు అవగాహన ర్యాలీ ద్వారా యువతలో హెచ్ఐవి పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కాలేజీలు, స్కూళ్ళలో అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థులకు పెయింటింగ్, పోస్టర్ మేకింగ్ వంటి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అనంతపురం సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డెమో నాగరాజు,ఎచ్ ఈ ఈ ఓ త్యాగరాజు,డిప్యూటీ హెచ్.ఈ.ఓ. గంగాధర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, అనంత నెట్వర్క్ వీరాంజనేయులు, రామకృష్ణా రెడ్డి వారి సిబ్బంది, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ గిరిధర్, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి విష్ణుప్రియ, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ కిష్టప్ప వారి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం సిబ్బంది, ఏ ఆర్ టి కేంద్రం వైద్యాధికారులు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఎన్సిసి , న్ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం, ప్రతిజ్ఞ తో ముగిసింది. అనంతరం వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లాలో హెచ్.ఐ.వి నియంత్రణకు కృషి చేసిన అనంతపురం ఐసిటిసి, ఏ.ఆర్.టి. లింక్ ఏ.ఆర్.టి, ఎన్జిఓ లకు డి ఎంహెచ్ ఓ , డి ఎల్ ఏ టి ఓ ప్రశంసా పత్రాలు, మెమెంటో లు అందజేయడం జరిగింది.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ



కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పిఎసి మెంబెర్ వై. విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ నాగమ్మ,ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ రామ్మోహన్ అధ్యక్షతన 01/12/2025 మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిలుగా మండల ఎంపీపీ యం.నారాయణ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల యూత్ కన్వీనర్ కేశన్న, ముద్దలాపురం ధనుంజయ, మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి హాజరు అయినారు. నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది.

అందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
గ్రామ పంచాయతీ కమిటీ
అధ్యక్షులు : బోయ నాగేంద్ర
ప్రధాన కార్యదర్శిలు:
కురుబ జయరాం,పూజారి రామాంజినేయులు,కుమ్మరి ఎర్రిస్వామి,ఏరికల నాగభూషణం,గాందోడి అనిల్ కుమార్,కార్యదర్శులు బాబా కుక్కల రామాంజినేయులు,బోయ ఎర్రిస్వామి,గొల్ల ఎర్రిస్వామి,కమిటీ సభ్యులు:జింక నారాయణ స్వామి,హరిజన ఈశ్వరయ్య,తలారి తిప్పన్న ,కుక్కల దేవదాస్,గుడుగు రామాంజి, గరక నాగరాజు,అనుబంధ విభాగం అధ్యక్షులు :రైతు విభాగం అధ్యక్షులు:కుమ్మర శ్రీనివాసులు ఎస్సీ సెల్ అధ్యక్షులు: సురేంద్ర బీసీ సెల్ అధ్యక్షులు:మాలోబులేసు బోయ సోషల్ మీడియా అధ్యక్షులు:కుమ్మర రాజు విద్యార్థి విభాగం అధ్యక్షులు: రజింత్ కుమార్ ఎస్టి సెల్ విభాగం : ఏరికల సురేష్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు కుమ్మర రామ్మోహన్ బోయ నరేష్ క్రిష్టప్ప అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు. కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కి మరియు యువనేత వై. ప్రణయ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉదిరిపికొండ గ్రామ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అభివృద్ధి అంటే మేము చూపిస్తాము - ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
నగరంలోని పలు ప్రాంతాల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
బిజెపి, జనసేన నాయకులతో కలసి పింఛన్లను పంపిణీ
మరాఠి కాలనీ, బాబా నగర్, కొవ్వూరు నగర్ లో పింఛన్ల పంపిణీ
38వ డివిజన్ లో 39లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే
మేయర్ వసీం డివిజన్ లో పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి ఎక్కడా కనిపించలేదు
మేయర్ డివిజన్ లోని పార్కులో పందులు సైర విహారం చేస్తుంటే ఏం చేశారు
అక్కడున్న అధ్వాన్న పరిస్థితుల్ని సొంత ఖర్చులతో మారుస్తున్నాం
నాలుగు రోజుల్లోనే పార్కును పూర్తిగా మార్చి వేశాం
గత నాలుగున్నర సంవత్సరాల్లో ఇష్టానుసారం బిల్లులు చేసుకున్నారు
కచ్చితంగా వీటిపై విచారణ జరుగుతుంది..ఎవరూ తప్పించుకోలేరు
నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ ప్రజల వద్దకు వచ్చిన పాపాన పోలేదు
కనీసం మిగిలిన నాలుగు నెలల్లో అయిన ప్రజలకు దగ్గరగా ఉంటూ పని చేయండి
నగరపాలక సంస్థకు వచ్చిన 100కోట్ల నిధులను గతంలో డైవర్ట్ చేశారు
సీఎఫ్ఎంఎస్ కింద తీసుకున్న వంద కోట్లు ఏం చేశారో తెలియదు
గత ఏప్రిల్ లో సీఎం చంద్రబాబు స్థానిక సంస్థల నిధులపై ఒక జీఓ విడుదల చేశారు
మున్సిపాల్టీకు వచ్చే నిధులను మున్సిపాల్టీ వారే వాడుకునేలా జీఓ ఇచ్చారు
మరో ఏడాదిలో నగర రూపు రేఖలు మారుతాయి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్తెలిపారు

# జర్నలిస్ట్ కాలవ రమణ మృతి పై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.





పుట్టపర్తి, డిసెంబరు 01 (ఆనంత ప్రభ)
అనంతపురం సీనియర్ జర్నలిస్ట్ కాలవ వెంకటరమణ సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంపై పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .

జిల్లా సమస్యలపై ,ప్రజల తరఫున స్పందిస్తూ సమాజ సేవకు ఎంతో కృషిచేసిన సీనియర్ పాత్రికేయుడు కాల్వ రమణ గారు నేడు అనారోగ్యంతో చనిపోవడం బాధాకరమని అన్నారు. కాలువ వెంకటరమణ గతంలో ఈనాడు ,వార్త, సూర్య తదితర దిన పత్రికల్లో పని చేశారని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ,ప్రభుత్వ అధికారులతో మంచి సంబంధాలు ఏర్పరచుకున్నారని కొనియాడారు. అందరికీ మంచి మిత్రుడిగా ఎంతో ఆప్యాయంగా పలకరించే వ్యక్తి కాల్వ రమణ మనందరికీ దూరం కావడం చాలా బాధాకరం అన్నారు. సీనియర్ జర్నలిస్టు కాలువ వెంకటరమణ మృతి పై తీవ్ర సంతాపం ప్రకటిస్తూ కాలువ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని కోరుకుంటున్నాము.ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం



ముదిగుబ్బ, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆశీస్సులతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరియు బెంగళూరు వైట్ ఫీల్డ్కు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో డిసెంబర్ 02వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కొండగట్టుపల్లి సచివాలయం వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడనున్నది. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. వంటి విభాగాలకు చెందిన ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యక్షంగా హాజరై ప్రజలకు సేవలందించనున్నారు. అదనంగా E.C.G., ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి., ఆర్.బి.ఎస్. వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయి. ఈ శిబిరంలో చికిత్స అవసరమయ్యే రోగులకు డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్%-ాపీజీూ% పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కూడా కల్పించబడనున్నది. గ్రామీణ ప్రజలకు పెద్ద మొత్తంలో ఖర్చు లేకుండా పేరుపొందిన నిపుణులచే వైద్య సేవలు అందించడంలో ఈ శిబిరం ముఖ్యపాత్ర పోషించనుంది. సాధారణ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ మెగా వైద్య శిబిరం ప్రాంతీయ గ్రామస్తులకు అనుకోని వరంగా మారనుంది

AP 4PG 2 12 2025 tuesday qxp_Layout 1 02-12-2025 06:37 AM Page 2



## యాడికి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ




యాడికి, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం డిసెంబర్ 1న యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన, ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్, లెప్రసీ మరియు టిబి నియంత్రణ శాఖ అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జయలక్ష్మి సూచనల మేరకు, యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డిపిఎమ్ఓ రామచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ, వ్యాధి నివారణ చర్యలు, భ్రమలు, జాగ్రత్తలు గురించి విస్తృతంగా వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర పరిశుభ్రత, ఎయిడ్స్‌పై జాగ్రత్తలు వంటి అంశాలపై హెల్త్ ఎడ్యుకేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జుబేదా , మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ లు , ఫిమేల్ మరియు మేల్ ఎమ్ఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై యాడికి మండల టిడిపి నాయకుల సమీక్ష



యాడికి, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టిడిపి నాయకులు సమీక్ష నిర్వహించారు. యాడికి మండల కేంద్రములోని పార్టీ కార్యాలయములో జరిగిన సమావేశంలో బూత్ నెంబర్లు 81, 97, 99ల్లో గత ఎన్నికల్లో నమోదైన ఓట్ల వివరాలను గుంతకల్ సింగిల్ విండో ప్రెసిడెంట్ తలారి మస్తానప్ప పార్టీ నాయకులతో కలిసి విశ్లేషించారు. బూత్ స్థాయి పోలింగ్ నమూనాలు, ఓటర్ల స్పందన, గత ఎన్నికలతో పోలిస్తే చోటు చేసుకున్న మార్పులు వంటి అంశాలపై ఆయన సమగ్రంగా సమీక్షించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బూత్‌లో పార్టీ బలాన్ని పెంచే విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మేస్త్రి చంద్ర, హాజీ, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, తాంద్ర విక్రమ్, వి. ఆదినారాయణ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ ను కలిసిన సంజీవ రాయుడు



యాడికి, డిసెంబర్ 1(అనంత ప్రభ)

నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోంచేరుపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఊరు దేవర ఉత్సవములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ ను యాడికి వైసిపి మండల కన్వీనర్ ఎం సంజీవరాయుడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ యాడికి మండలంలోని స్థానిక రాజకీయ పరిస్థితులను కన్వీనర్ సంజీవరాయుడును అడిగి తెలుసుకున్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి, ఆధ్వర్యంలో మండల కన్వీనర్ మురళి, వడ్డే రాజు , వన్నూరప్ప, తిప్పే స్వామి, ఈడిగా నాగరాజు, సచివాలయ అధికారులతో కలిసి సర్పంచ్ మరియు మండల కన్వీనర్ మురళి చేతుల మీదుగా ఉదయం 6 గంటలకే లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.

## ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



ఆత్మకూరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలో తోపుదుర్తి గ్రామం నందు సోమవారం రోజున శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఎంపీడీవో లక్ష్మీనరసింహ సచివాలయ అధికారులు కలసి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు,పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, రాష్ట్ర నాయకులు వెంకటనారాయణ, కందుల ఓబుళపతి,మూడిండ్లఆదెబ్బ, అంకె ఆనంద్, దాసు, ఆక్కులన్న, వెంకటేష్, రాజేష్, లింగమయ్య, సందర్శనకర్ సోము తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు కలిసి పంపిణీ చేయడం జరిగింది

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా అమర నిరాహార దీక్ష



అనంత, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎదుట జై భీమ్ రామ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంగా వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ విద్యార్థి విభాగం సంపూర్ణ పద్ధతి తెలుపుతుందని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి అయినటువంటి నారా లోకేష్ విద్యాశాఖను వదిలి సకల శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గోదావరి పుష్కరాలకు దాదాపు 500 కోట్ల పైగా కేటాయిస్తున్నారని కానీ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపయోగపడే మెడికల్ కళాశాలలో నిర్మించడానికి డబ్బులు లేవని చెప్పడం సిగ్గుచేటునన్నారు. మెడికల్ విద్యను పేదలకు దూరం చేసి అగ్రవర్ణాలకే పరిమితం కావాలన్న కుట్రలో భాగంగానే ఈ నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారానే వడ్లు, మొక్కజొన్నలు, కొనుగోలు చేయాలి



శింగనమల, డిసెంబర్ 1 (అనంతప్రభ)

అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు.మాట్లాడుతూ!

శింగనమల మండల వ్యాప్తంగా వేలకు వేలు అప్పులు తెచ్చి వర్రీ, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు రేటు కల్పించాలి. రైతులు అప్పులు చేసిన పంటలు సాగు చేస్తే ఆ పంటలకు గిట్టుబాటు రేటు రాకుండా మధ్యలో దళారులు దోసుకొని రైతులను నట్టేట్లో ముంచుతున్నారు. కావున ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారానే వడ్లు, మొక్కజొన్నలు, కొనుగోలు చేయాలి. అలాగే అరటి రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే పంట చేతికి వచ్చినాక ఉన్నపలంగా రేటు తగ్గడం అరటి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అరటి రైతులకు కూడా వెంటనే ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలి. అలాగే శింగనమల చెరువు నుంచి సలకలచెరువు గ్రామ చెరవుకి నీరు నింపాలి చెప్పి అఖిలభారత రైతు కూలి సంఘం ద్వారా గా తమరి కోరుతున్నాం.

పాల్గొన్నవారు :- లక్ష్మీ రంగయ్య, పెరవలి సూరి, శ్రీరాములు, శ్రీనివాసులు, రమేష్,

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ దినోత్సవం




ఉరవకొండ, డిసెంబర్ 1 (అనంతప్రభ)


ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ ఇది ఒక వైరస్ సంక్రమణ వస్తుందని లైంగిక సంపర్కం, రక్తమార్పిడి ఇంజక్షన్ లు మొదలగు వాటి ద్వారా ఒకరినుండి మరొకరికి వ్యాపిస్తుందని అన్నారు. ఈ వైరస్ సోకిన వారు త్వరగా రక్తపరిక్ష చేయించుకొని వైద్యం పొందితే మేలని లేకపోతే వ్యాధినిరోధక శక్తి కోల్పోయి హెచ్ఐవి గా మారుతుందని అవకాశవాద జబ్బుల భారిన పడి మరణించే అవకాశం ఉందని అన్నారు.

ఈ వ్యాధి కలసి ఉండడం కలసి తిరగడం చేతులు కలపడం లాంటి చర్యల వల్ల రాదని అన్నారు. వైద్యసిబ్బంది ఎయిడ్స్ గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ఈ హెచ్ ఓ నాగరంగయ్య డెప్యూటీ హెచ్ ఈ ఓ ఎస్ ఎం డి షఫీ హెల్త్ సూపర్వైర్లు శేఖర్ స్వర్ణలత, స్టాఫ్ నర్సులు అనిత, సునీత, జినాతున్నిసా ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

- రాచానపల్లి ఏసుప్రభు మందిరంలో ఘనముగా వివాహ కార్యము
- శుభకార్యానికి ప్రముఖ అతిథులుగా విచ్చేసియున్న దేవుని బిడ్డలు
- ఏసు ఆశీర్వచనం పొందిన నూతన వధూవరులు



పుట్టపర్తి, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అమడగురు మండలం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సోమవారం రోజున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ప్రతినెల ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ తో ప్రతి గ్రామంలో ఉన్న అవ్వ ,తాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.వయో భారమైన వృద్ధులు ఆ కుటుంబానికి భారం కాకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అవ్వ ,తాత ,ఒంటరి మహిళలకు ఇంటి పెద్దకొడుకుగా,ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలంలోనీ మహమ్మదాబాద్,కసముద్రం,సోలుకుంట్ల ,బలకవారిపల్లి ,ఆమడగూరు,చినగాని పల్లి పంచాయతీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వృద్ధులు,వింతతు ,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తో పాటు పుట్టపర్తి నియోజకవర్గం కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండలంలో ఘనంగా గీతా జయంతి



యాడికి, డిసెంబర్ 1(అనంత ప్రభ)

దేశ ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో యాడికి మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు గీతాజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యాడికి మండలము నిట్టూరు గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఆలయ పూజారి జగన్మోహన్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గం కో కన్వీనర్ పొట్టే గంగాధర్ మాట్లాడుతూ 1905వ సంవత్సరంలో కలకత్తాలో జరిగిన స్వదేశీ ఉద్యమం గురించి వివరిస్తూ భగవద్గీత అనేది భారత స్వతంత్ర సమరానికి అపూర్వ స్ఫూర్తిశక్తి అని, 50వేల మంది ప్రజలు భగవద్గీత చేతబట్టి విదేశీ వస్తువులను దహనం చేసి, స్వదేశీ ఉద్యమం ప్రారంభించారని, భగవద్గీత అనేది ఒక అద్భుతమైన మార్గదర్శక శక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు చింతా చౌదయ్య, మండల కిసాన్ మోక్ష అధ్యక్షుడు తిరంపురం జగదీష్ కుమార్, పొట్టే రఘునాథ్, కార్యదర్శి హెూటల్ తిరమల రెడ్డి, నాగచరణ్, రవి రంగస్వామి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సింగనమల మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



శింగనమల, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

శింగనమల మండలం మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. సింగనమల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర గ్రామ్ పంచాయతీ సెక్రటరీ తిప్పేస్వామి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పథకం గ్రామీణ వృద్ధులకు ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి హక్కు వచ్చినా, పెన్షన్ అందేలా టిడిపి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం శ్రావణి శ్రీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇదే వేగంతో అభివృద్ధి, సంక్షేమాన్ని గ్రామాల దాకా చేర్చేందుకు కార్యకర్తలు ప్రజలతో కలసి పనిచేస్తామని తెలిపారు. పాల్గొన్నారు

## సింగనమలలో పింఛన్ల పంపిణీ



శింగనమల, డిసెంబర్ 1 (అనంతప్రభ)

సింగనమల నియోజకవర్గ గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచనల మేరకు, పింఛన్ల పంపిణి సింగనమల మండలం సింగనమల గ్రామపంచాయతీలో మండల కేంద్రం సింగనమలలో మండల టిడిపి పార్టీ కన్వీనర్ మారుతి నాయుడు.ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు పింఛన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లి మంచి మనసుతో ఒకటవ తారీకే ఉదయం 6.గంటలకే పింఛన్లు పంపించేసే కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని వృద్ధులకు దివ్యాంగులకు.వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సీనియర్ నాయకులు అబ్దుల్ జిలాని, చాకలి వెంకటేష్, మాసుల చంద్రమోహన్ , పెద్ద నాగ ముని, సొసైటీ అధ్యక్షుడు గుర్రం లక్ష్మినారాయణ.కొయ్యగూర పెద్దన్న, బాషా తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండమీద పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



శింగనమల, డిసెంబర్ 1 (అనంతప్రభ)

శింగనమల మండలం చక్రాపేట గ్రామపంచాయతీ పరిధి బండమీద పల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. సింగనమల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పథకం గ్రామీణ వృద్ధులకు ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి హక్కు వచ్చినా, పెన్షన్ అందేలా టిడిపి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం శ్రావణి శ్రీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇదే వేగంతో అభివృద్ధి, సంక్షేమాన్ని గ్రామాల దాకా చేర్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండమీద పల్లి కాయల రమణ యాదవ్, రామన్న యాదవ్, సచివాలయం అధికారులు, టిడిపి కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన (నౌకరు)తలారి నాగరాజు



కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం సానిక మండల పరిధిలోని మరుట్ల గ్రామానికి చెందిన తలారి నాగరాజు కూడేరు తహశీల్దారు కార్యాలయం నందు నౌకరుగా పనిచేసేవాడు. ఇటీవల అనారోగ్య పరిస్థితుల తో బాధపడుతూ ఆదివారం రాత్రి 10 గంటలకు కన్నుమూశారు. విషయాన్ని తెలుసుకున్న కూడేరు మండల డిప్యూటీ తహశీల్దారు ఉదయ్ భాస్కర్ హుటాహుటిన గ్రామానికి చేరుకుని తలారి నాగరాజుకు నివారణ అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల కోసం 25 వేల రూపాయలు అందజేశారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించిన పి హెచ్ సి డాక్టర్ ఉషారాణి




కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని సోమవారం రోజున ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 1వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పీహెచ్సీ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కల్పిస్తూ ఇది ఒక వైరస్ సంక్రమణ ద్వారా వ్యాప్తి చెందుతుందని లైంగిక సంపర్కం రక్త మార్పిడి మొదలగు వాటి ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని తద్వారా ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఈ వైరస్ వ్యాధికి ముఖ్య కారణం నిరక్షరాస్యత,మత్తు పదార్థాలు, సేవించడం మత్తు ఇంజక్షన్లు, వివాహేతర సంబంధాలు, అరక్షిత లైంగిక సంబంధాలు వైరస్ వ్యాప్తికి కారణం అవుతున్నాయని తద్వారా జీవితాలు నాశనం అవుతాయని ముఖ్యంగా 25 సంవత్సరాల మధ్య గల మరియు 35 ఏళ్ల నుంచి 45 లోపు గలవారు ఈ వైరస్ వ్యాధి బారిన పడుతున్నారని కావున అరక్షిత లైంగిక , వివాహేతర సంబంధాలకు దూరంగా ఉండాలని వారు తెలియజేశారు.

AP 4PG 2 12 2025 tuesday qxp_Layout 1 02-12-2025 06:37 AM Page 3



## నూతన సిఐ గా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ



యాడికి, డిసెంబర్ 1(అనంత ప్రభ)
యాడికి యుపిఎస్ సీఐగా ఆర్ శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ ఈరన్నను విఆర్ కు పంపడంతో ఆ స్థానంలో ఉన్నతాధికారులు శ్రీనివాసులును నియమించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనివాసులకు ఎస్ఐ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు

## జెసి ప్రభాకర్ రెడ్డిని హైదరాబాదులోని స్వగృహం నందు కలిసిన జనసేన నాయకులు



యాడికి, డిసెంబర్ 1(అనంత ప్రభ)
తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి, యాడికి జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ మరియు ఇతర జనసేన నాయకులు హైదరాబాదులో జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసి పరామర్శించారు. ఆయనకు జరిగిన సర్జరీ గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి సర్జరీ నుండి కోలుకుంటున్నానని ప్రస్తుతం ఆరోగ్యం బాగుందని తెలిపారని జనసేన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జెసి పవన్ రెడ్డిని కూడా కలుసుకొని అనేక విషయాలను చర్చించారు. జెసి పవన్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆరా తీశారు. రాజకీయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీలకతీతంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి పప్పు వెంకటేష్, ఎర్రమంటి దస్తగిరి పాల్గొన్నారు

## ఈ నెల 14వ తేదీ వరకు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తుల స్వీకరణ



యాడికి, డిసెంబరు 01 (ఆనంత ప్రభ)
ఈనెల 14వ తేదీ వరకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాల కొరకు ప్రజలు నవంబర్ 30 లోగా అందరూ దరఖాస్తులు సంబంధిత అధికారులకు అందజేశారు. డిసెంబర్ 14 వరకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు యాడికి ఎంపీడీవో వీరరాజు తెలిపారు. నవంబర్ 30లోగా దరఖాస్తు చేయని వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

## పేలుబండ గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం



అమరాపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
అమరాపురం మండలం శివరాం పంచాయితీ పేలుబండ గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం లో హులుకూరు కాంత్ రాజ్ అన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు వైఎస్సార్సీపీ బీసీ విభాగం మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప గారు మరియు సర్పంచ్ చితన్న ఎంపీపీ ఈరన్న వైస్ ఎంపీపీ కృష్ణ మూర్తి విశ్వనాథ్ మల్లేష్ బసవరాజ్ మంజునాథ్ చంద్రశేఖర్ శ్రీ సత్య సాయి జిల్లా సెక్రటరీ ఏ నారాయణప్ప గారు తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షులు శివన్న గారు అమరాపురం మండల అధ్యక్షులు త్రిలోకనాథ్ మరియు పేలుబండ మాజీ సర్పంచ్ ప్రసాద్ అన్న గారు ఉదుగురు ఆటో తిప్పన్న గారు మరియు శివరాం పంచాయతీ పేలుబండే గ్రామం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## వైసీపీ నాయకులు,కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి



గుడిబండ, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
నేడు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లోని ఎస్పీ ఆఫీసు నందు జిల్లాలో జరుగుతున్న మహిళలపై దాడులు, వైసీపీ నాయకులు,కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లి, నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు మరియు పెనుకొండ నియోజకవర్గంలోని ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సమాజ సేవకు ఆదర్శంగా నిలుస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి, డిసెంబర్ 1(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో నివాసముండే పల్లా రామచంద్రుడు కుమార్తె లక్ష్మీ అనారోగ్యంతో మరణించింది. పల్లా రామచంద్రుడు గత సంవత్సరం అనారోగ్యంతో మ-రణించిన సంగతి తెలిసిందే. లక్ష్మీ వివాహం జరిగినప్పటికీ, భర్తతో విడిపోయి ఉండడంతో ఆమె అంత్యక్రియలు చేయడానికి భర్త వైపు ఎవరూ రాకపోవడం పట్ల కుటుంబం నిరాశ చెంది, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు విషయం తెలియజేయగా వెంటనే ఫౌండేషన్ వారు లక్ష్మీ మృతదేహానికి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి కుటుంబానికి సహాయం చేశారు. యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రతినిధులు బండారు బాలకృష్ణ (ప్రెసిడెంట్), ఆలూరు చంద్రశ-ేఖర్ రెడ్డి (సెక్రటరీ), కావలి సుధాకర్ (వెంకటాంపల్లి), సాకరే శంకరప్ప, బోయ అశోక్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. లక్ష్మీ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి సమయంలో ఆత్మ బంధువుల వలే సాయం చేయడం పట్ల యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమాజ సేవకు ఆదర్శంగా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిలుస్తున్నదని తెలిపారు

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా అమర నిరాహార దీక్ష



అనంత, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎదుట జై భీమ్ రామ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంగా వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ విద్యార్థి విభాగం సంపూర్ణ పద్ధతి తెలుపుతుందని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి అయినటువంటి నారా లోకేష్ విద్యాశాఖను వదిలి సకల శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గోదావరి పుష్కరాలకు దాదాపు 500 కోట్ల పైగా కేటాయిస్తున్నారని కానీ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపయోగపడే మెడికల్ కళాశాలలో నిర్మించడానికి డబ్బులు లేవని చెప్పడం సిగ్గుచేటునన్నారు. మెడికల్ విద్యను పేదలకు దూరం చేసి అగ్రవర్ణాలకే పరిమితం కావాలన్న కుట్రలో భాగంగానే ఈ నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



గుడిబండ, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
గుడిబండ మండలంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సార్ గారు. తాళ్లకెర గ్రామం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రంగస్వామి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఇందులో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు ఆహ్వానాన్ని మన్నించి గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో పూలమాలతో సత్కరించడం జరిగింది . సార్ తో పాటు గుడిబండ మండలం వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గుడిబండ జడ్పిటిసి భూతరాజ్. సీనియర్ పత్రికేయులు బి హెచ్ రాయుడు కొంకల్ శివకుమార్ కొంకల్ రమేష్ మద్దనకుంట సర్పంచ్ కిట్టప్ప ముత్తుకూరు ఎంపీటీసీ మాజీ డీలర్ కిట్టప్ప రాళ్లపల్లి సర్పంచ్ లక్షి నారాయణ జమ్ములబండ సర్పంచ్ తనయుడు తిప్పేస్వామి మరియు ఇతరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



గుడిబండ, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
గుడిబండ మండలంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సార్ గారు. తాళ్లకెర గ్రామం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రంగస్వామి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఇందులో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు ఆహ్వానాన్ని మన్నించి గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో పూలమాలతో సత్కరించడం జరిగింది . సార్ తో పాటు గుడిబండ మండలం వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గుడిబండ జడ్పిటిసి భూతరాజ్. సీనియర్ పత్రికేయులు బి హెచ్ రాయుడు కొంకల్ శివకుమార్ కొంకల్ రమేష్ మద్దనకుంట సర్పంచ్ కిట్టప్ప ముత్తుకూరు ఎంపీటీసీ మాజీ డీలర్ కిట్టప్ప రాళ్లపల్లి సర్పంచ్ లక్షి నారాయణ జమ్ములబండ సర్పంచ్ తనయుడు తిప్పేస్వామి మరియు ఇతరులు పాల్గొన్నారు

## మూడవ డివిజన్ లో ప్రతి నెల పెన్సషన్ జాతరాకందుకూరు బోయ నాగరాజు



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
అనంతపురం మూడవ డివిజన్ తారకరామా కొట్టాల నందు ఈరోజు ఉదయం అర్బన్ శాసనసభ్యులు శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల ప్రకారం ఈరోజు1/12/25. తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మూడో డివిజన్లో పండుగ వాతావరణం లో పంపిణీ చేయడం జరిగినది పింఛన్ డబ్బులు తీసుకున్న ప్రతి ఒక్కరు సంతోషంగా చంద్రబాబు నాయుడు మా పెద్ద కొడుకు. కొడుకులను సరిగ్గా చూసుకోరని మా పెద్ద కొడుకుగా తుచాతప్ప కుండా ప్రతినెల ఒకటో తారీకు ఉదయం ఆరు గంటల నుంచిప్రతి ఇంటికి పోయి పెన్సషన్ ఉన్న వారికీ పెన్సషన్ అందజేస్తున్నారని ఇలాగే ఈ ప్రభుత్వం కొనసాగాలని చంద్రబాబు నాయుడు గారి పరిపాలన బాగుందని ప్రతి ఒక్కరు ఆశీర్వదించినారు అందరూ కృతజ్ఞతలు తెలిపినారు మేము కూడా వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూజై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ వారి కుటుంబం లో సంతోషం వారి ఆనందాన్ని వే-ంము కూడా పంచుకోవడం చాలా సంతోషం తెలిపారు. ఈ పెన్సషన్ కార్యక్రమం లో కాలనీ వాసులు తెలుగుదేశం కుటుంబ సభ్యులు మహిళలు సచివాలయం సిబ్బంది తెలుగుదేశం యూనిట్ ఇంచార్జి కందుకూరు బోయ నాగరాజు, శ్రీమతి. కందుకూరు బోయ రాదా, సువర్ణ రెడ్డి కాలనీ ప్రజలు పాలుగోన్నారు.
మూడవ డివిజన్ లో ప్రతి నెల పెన్సషన్ జాతరా.కందుకూరు బోయ నాగరాజు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో అవ్వ తాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం.



పుట్టపర్తి, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
ప్రతినెల ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ తో ప్రతి గ్రామంలో ఉన్న అవ్వ ,తాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అమడ గురు మండలం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయో భారమైన వృద్ధులు ఆ కుటుంబానికి భారం కాకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అవ్వ ,తాత ,ఒంటరి మహిళలకు ఇంటి పెద్దకొడుకుగా,ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడ గూరు మండలంలోనీ మహమ్మదా బాద్,కసముద్రం,సోలుకుంట్ల ,బలకవారిపల్లి ,ఆమడ గూరు,చినగాని పల్లి పంచాయతీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వృద్ధులు,వింతతు ,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తో పాటు పుట్టపర్తి నియోజకవర్గం కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతికి అనంత సంతాపం



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశాబ్దాల పాటు జర్నలిజంలో కొనసాగిన కాలవ రమణ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చారని గుర్తు చేసుకున్నారు. మరీ ప్రధానంగా వ్యవసాయం, కరువు, సాగునీటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తూ అనేక కథనాలు రాశారని పేర్కొన్నారు. నిబద్ధత, నిజాయితీతో జర్నలిజంలో రాణించిన కాలవ రమణ అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ప్రతినిధులకు సన్మామ్



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం "ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్" లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పీవీపీ వెంకటప్ప గారిని" మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన గిరిజనుల ఉద్యోగం సంఘం నాయకులు చలపతి, నాగ శేషు, భాస్కర్, శేషు పని,ఎర్రిస్వామి, నారాయణస్వామి వారితోపాటు తెలుగుదేశం పార్టీ "ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనే-యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ సంఘాల నాయకులు వివిధ ఉద్యోగా సంఘం నాయకులు కూడా ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

## ఒకటావ డివిజన్ (ఎర్రనెలకొట్టాల )తెలుగుదేశం ఆధ్వర్యంలో పెన్సషన్ పండుగ



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
అనంతపురం ఒకటవ డివిజన్ లో సచివాలయం సిబ్బందితో పాటుప్రతి ఇంటికి పోయి వారి కుటుంబం లో పెన్సషన్ ఉన్న వారికీ పింఛన్ పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఒకటావ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి. దాసరి రాము. గుడి పొట్టి శ్రీనివాసులు. జనార్దన్ రెడ్డి. చాంద్ బాషా. బోయ నాగేష్. వడ్డే నాగరాజు. . ముబారక్. చిన్నిమరియు తెలుగుదేశం అభిమాన సంఘాలనాయకులు మిత్రమా బృదదం పాల్గొనడం జరిగింది

## అలుడి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
అనంతపురం ఒకటవ డివిజన్ లో సచివాలయం సిబ్బందితో పాటుప్రతి ఇంటికి పోయి వారి కుటుంబం లో పెన్సషన్ ఉన్న వారికీ పింఛన్ పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఒకటావ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి. దాసరి రాము. గుడి పొట్టి శ్రీనివాసులు. జనార్దన్ రెడ్డి. చాంద్ బాషా. బోయ నాగేష్. వడ్డే నాగరాజు. . ముబారక్. చిన్నిమరియు తెలుగుదేశం అభిమాన సంఘాలనాయకులు మిత్రమా బృదదం పాల్గొనడం జరిగింది

## వైఎస్ఆర్సీపీ నాయకులు కృష్ణారెడ్డి దంపతులు యాక్సిడెంట్



మడకశిర, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
మడకశిర మండలం గుడ్డంపల్లి గ్రామం వైఎస్ఆర్సీపీ నాయకులు పంచాయతీ వార్డ్ మెంబర్ కృష్ణారెడ్డి దంపతులు ఈ రోజు తెల్లవారుజామున మధుగిరి దగ్గర యాక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది,వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులు అర్పించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు వై సి .గోవర్ధన్ రెడ్డి గారు, రాష్ట్ర వక్కలిగా విభాగ అధ్యక్షులు రంగేగౌడ్ గారు,వారితో పాటు నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున,నాగభూషణ రెడ్డి, నరేష్ రెడ్డి,జక్కేపల్లిహరి,నగేష్, మొదలగు వైఎస్ఆర్సీపీ నాయకులు నివాళు లర్పించారు.

AP 4PG 2 12 2025 tuesday qxp_Layout 1 02-12-2025 06:37 AM Page 4



# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రాయదుర్గంలో ర్యాలీ






రాయదుర్గం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సూచనల మేరకు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ ,ఏరియా హాస్పిటల్, రాయదుర్గం ఆధ్వర్యం లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ ఆఫీస్ వద్ద మునిసిపల్ ఛైర్పర్సన్ పోరాళ్ల శిల్ప, ఏరియా హాస్పిటల్ సూపరిండెంటెడ్ డాక్టర్ మెర్సీ జ్ఞాన సుధా, మరియు మునిసిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించడం జరిగింది ఈ ర్యాలీ లక్ష్మి బజారు మీదుగా ప్లాకార్డ్స్, స్లోగన్స్, నినాదాలతో వినాయకసర్కిల్ వరకు వచ్చి అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా ప్రజల్లో విరివిగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం అలానే ఐ. ఈ. సీ స్టాల్ ఏర్పాటు చేసి కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎం. పి డి ఓ కొండన్న,జుడిసియల్ సిబ్బంది,ఎం. ఈ. ఓ 1మరియు2 మహమ్మద్ ఇర్షాద్ మరియు వెంకట రమేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ జయనాయక్,ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ నారాయణ, డిప్యూటీ హెల్త్ ఏజుకేటర్ లక్ష్మి నారాయణ, అర్బన్ హెల్త్ సెంటర్స్ మెడికల్ ఆఫీసర్స్ యస్వంత్ రాజ్, అజాహార్ ఖాన్, ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, అకౌంటెంట్ లోకేష్, టీ బి యూనిట్ శ్రీకాంత్, సురేష్, శశికళ,మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది,ఏ. ఎన్ పింసి. ఎస్. సీ. 2.0 సిబ్బంది, కె టి ఎస్ కాలేజ్ అధ్యాపకులు విద్యార్థి,విద్యార్థినులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, హై స్కూల్ ఉపాధ్యాయులు , మిగిలిన వారు పాల్గొన్నారు.

అలాగే భారతి ఫౌండేషన్, జాన్ ఫౌండేషన్, చేంజ్ ఫర్ సొసైటీ జె బి ఉల్లా వారి ఆధ్వర్యంలో 30 మంది హెచ్ ఐ వి బాధితుల తో కలిసి సహపంక్తి భోజనాలు చేయడం అలానే 30 బాధితులు లకు న్యూట్రిషన్ పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మరియు కళ్యం సర్పంచ్ తిప్పేస్వామి బాలమేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (కళ్యం ) కరెస్పాండెంట్ వన్నూర్ స్వామి వారు ఎచ్ ఐ వి 6 మంది బాధితులకు న్యూట్రిసన్ ఫుడ్ అందించడం జరిగింది. అలానే హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పైన అందించిన సేవలకు గాను లింక్ ఏ ఆర్ టీ సెంటర్ కు రాయదుర్గం ఐసీటీసీ సెంటర్ కు మరియు మాస్ ఎడ్యుకేషన్ సంస్థ కు డి ఎం మరియు, హెచ్ ఓ , దిశా , వారి ద్వారా అవార్డ్స్ ప్రధానం చేయడం జరిగింది.

అలానే సాయంకాలం మాస్ ఎడ్యుకేషన్ సంస్థ మరియు ఏరియా హాస్పిటల్ సిబ్బంది ప్రజలు హెచ్ ఐ వి/ఎయిడ్స్ గురించి అవగాహన పెంచడం, హెచ్ ఐ వి/ఎయిడ్స్తో నివసించే వ్యక్తుల పట్ల మద్దతు మరియు సానుభూతి చూపించడం, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం మరియు మరణించిన వారిని స్మరించుకోవడం వరల్డ్ ఎయిడ్స్ డే రోజున కొవ్వొతులతో స్మరించుకోవడం ఈ దినోత్సవ భాగంగా మౌనం పాటించడం జరిగింది.మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో - బి.ఎం.నాదల్



రాయదుర్గం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇంటికి పెద్ద కొడుకు గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల పెన్షన్లు అందిస్తూ ఎంతో వారి జీవనానికి కృషి చేస-్తున్నారని రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షుడు, టిడిపి నాయకులు బి ఎం నాదల్ తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొని 17 నెలల్లో 50,763 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై భారీ వ్యయం మరియు దేశంలోని అతి పెద్ద నగదు బదిలీ కార్యక్రమమని ప్రతి లబ్ధిదారులతో అన్నారు. పేదల సేవలో ప్రతి నేత పాల్గొనాలని చంద్రబాబు ఆదేశాలతో ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని బి ఎం నాదల్ అన్నారు . ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది అన్నారు. సాధ్యం కానివి కూడా సాధ్యం చేసి చూపించారని బడుగు బలహీన వర్గాల కోసం చంద్రబాబు పరితపిస్తున్నారని ఆయనకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శిలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంజీవిని ముఖ్యమంత్రి సహాయనిధి

రాయదుర్గం, డిసెంబర్ 1 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి సహాయనిధి పేదల సంజీవినిలా విరాజిల్లుతోంది. అట్టడుగు వర్గాలకు ఆపరేషన్ల ఆవశ్యకత తలెత్తినప్పుడు ఆపద సమ-యంలో నేనున్నానంటూ... అభయమిస్తోంది. వేలాది మంది రోగుల బతుకులకు ఆర్థిక భరోసా ఇస్తోంది. ప్రాణాలు నిలబెట్టే ఎన్నో చికిత్సలకు సహకారం అందిస్తూ... వందలాది కుటుంబాలను అక్కున చేర్చుకుంటూన్నారు మన రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు. ఆపదన్నా..! అంటూ తన వద్దకు వచ్చే ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా చిరుదీపం వెలిగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ యేడాదిన్నర కాలంలో ఏకంగా 180 మందికి రూ.1.45 కోట్ల ఆర్థిక చేయూత అందించారు. అందుకే ప్రజలు ఆయన్ను ఆపదలో ఆదుకునే మంచి మనసున్న వ్యక్తిగా కీర్తిస-్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందుకున్న బాధితుల, వారి కుటుంబ సభ్యుల మనోగతాలు ఇలా ఉన్నాయి.

1.వద్దేగోవిందు, పూలకుంట.
ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడిని. 5 నెలల క్రితం ఓ ప్రమాదంలో కాలు విరిగింది. ఆసుపత్రికి వెళ్తే ఆరు లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. ఐదు రూపాయలు వడ్డీతో అప్పు చేసి ఆపరేషన్ చేయించుకున్నాను. ఇంకా పూర్తిగా కోల్పోలేదు. అప్పు తలుచుకుంటే చాలా ఇబ్బంది అనిపిస్తోంది. ఈ విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్తే ప్రభుత్వం నుండి డబ్బు ఇప్పిస్తానని చెప్పారు. బిల్లులు ఇవ్వగా రూ. 1.51లక్షలు ఇప్పించారు. ఈ కష్టకాలంలో ఎంత మాత్రం సహాయం చేసేవారు ఉండడం నా అదృష్టం. ఆయన ఆరోగ్యంగా ఉంటూ మాలాంటి ఎందరో పేదలకు ఉపయోగపడతారని ఆశిస్తున్నాను. ప్రజల కోసం రాత్రిం బవళ్లు కష్టపడుతూ సమస్యలను పరిష్కరించే మా ఎమ్మెల్యే గారికి వందనాలు.

2.సంజీవరెడ్డి, ఎస్.ఆర్ కొట్టాల, డి హీరేహాల్.
నా కుడి కన్ను కిందివైపు గడ్డ వచ్చింది. ఇప్పటి వరకు రెండు సార్లు ఆపరేషన్లు చేయించుకున్నాను. 2023 లో ఒకసారి లక్ష రూపాయలు ఖర్చుపెట్టి అనంతపురంలోని సవేరా ఆసుపత్రి లో ఆపరేషన్ చేయించుకున్నాను. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఎవ్వరూ పట్టించుకోనందున బిల్లు అందలేదు. 2025లో మరోసారి ఇలాగే గడ్డ వచ్చింది. బెంగళూరులోని సెయింట్ జాన్ ఆసుపత్రిలో ఆపరేషన్ కు రూ.1.50 లక్షలు ఖర్చయింది. నాకు ఎమ్మెల్యేతో పరిచయం లేదు. నా సన్నిహితుడు శ్రీరాములు చెప్పగా ఆయన ద్వారానే ఎమ్మెల్యే అన్నకు బిల్లులు పంపాను. ఆయన సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.33 వేల అందేలా చేశారు. ప్రజల సమస్యను తమ సొంత సమస్యలుగా భావించి ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. ఆయన సేవా భావం చాలా గొప్పది.

3.లక్ష్మయ్య శెట్టి, రాయదుర్గం.

నా కుమారుడు ఆంజనేయులుకు తీవ్రమైన తలనొప్పి రావటంతో బెంగళూరులోని ఆస్టర్ ఆసుపత్రికి తీసుకెళ్లాం. వైద్యం కోసం సుమారు రూ.18 లక్షలు ఖర్చు చేసినా నా కొడుకును రక్షించుకోలేకపోయాను. మా కుటుంబ సభ్యుల సమిష్టి నిర్ణయం మేరకు అతని అవయవాలన్నీ ఆసుపత్రికి దానం చేశాం. కిరాణా కొట్టు పై మా కుటుంబ జీవనం సాగిస్తోంది. ఒకేసారి భారీ మొత్తం మా కుటుంబం పై పడటంతోఅప్పులు చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సార్ మాకు అండగా నిలిచారు. అధైర్య పడద్దని... సీఎం రిలీఫ్ ఫండ్ కింద సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ.1.57 లక్షలు మంజూరు చేయించారు. ఆయనకు మా ప్రత్యేక ధన్యవాదాలు. కష్టకాలంలో మాకు అండగా నిలిచిన ఎమ్మెల్యే మా కుటుంబానికి నిజమైన ధైర్యం.

4.మల్లమ్మ, కదలూరు.
కూలి నాలి చేసుకుని బతుకుతున్నాం. అనుకోకుండా ఓ రోజు కిందపడి చేయి విరిగింది. బళ్ళారి ఆసుపత్రిలో చూపించగా... ఆపరేషన్ కు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. వ్యవసా-యంపై ఆధారపడి జీవిస్తున్న మాకు అంత డబ్బు అంటే చాలా ఇబ్బంది అనిపించింది. తప్పని పరిస్థితుల్లో లక్ష రూపాయలు అప్పు చేసి ఆపరేషన్ చేయించుకున్నాను. ఎమ్మెల్యే గారికి విన్నవించగా... బిల్లులు ఇవ్వమని చెప్పారు. ఆయన చొరవ వల్ల ముఖ్యమంత్రి సహా-య నిధి నుండి రూ.40వేలు మంజూరు చేశారు. ఈ సాయాన్ని మా కుటుంబం జీవితాంతం గుర్తుంచుకుంటుంది. మాపై ఆయన చూపిన ప్రేమకు నమస్కారాలు.


5. బసవరాజు, దేవగిరి.
ప్రమాదవశాత్తు కింద పడ్డాను. కాలు దెబ్బ తినడంతో వైద్యం చేయించుకున్నా. తర్వాత ఇన్ఫెక్షన్ ఎక్కువైంది. దాంతో బళ్లారిలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించాను. శాస్త్ర చికిత్స చేయాలని అందుకు రూ.1.80 లక్షలు అవుతుందన్నారు. అప్పు తెచ్చుకొని వైద్యం చేయించుకున్నా. ఈ విషయం మా ఊరి వారికి చెప్పగా... ఎమ్మెల్యే సార్ కు బిల్లులిస్తే ప్రభుత్వం నుండి కొంత సాయం అందుతుందని చెప్పారు. వారి సహకారంతో రూ.47వేల సహాయం అందింది. ఎమ్మెల్యే సేవా మనసు, బాధ్యతాయుత నాయకత్వం మా ప్రాంతానికి గొప్ప వరం. ఆయన రుణం జీవితంలో తీర్చుకోలేనిది.

6. ఎం వన్నూరప్ప, వసగుడ్డం.
కడుపునొప్పి తీవ్రంగా ఉండేది. బళ్లారిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకున్నా. ఆపరేషన్ చేయాలని, అందుకు రెండున్నర లక్షల దాకా ఖర్చవుతుందని చెప్పారు. వ్యవసాయంపై ఆధారపడ్డ నాకు అది భారంగా అనిపించింది. గత్యంతరం లేక అప్పు పై డబ్బు తీసుకొచ్చి ఆపరేషన్ చేయించుకున్నా. ఎమ్మెల్యే సార్ ద్వారా ప్రభుత్వానికి బిల్లులు పంపితే రూ.42వేల సహాయం అందింది. ఈ కాలంలో ఎవని ఎవరు పట్టించుకోరు. మా ఎమ్మెల్యే గొప్పదనం వల్లే ఆ మాత్రం వచ్చింది. ఈసేవే ఆయన గొప్పతనానికి నిదర్శనం. ఆపదలో ఆదుకున్న ఆయనకు మా కుటుంబం తరపున ధన్యవాదాలు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వీరితో పాటు వందలాది మంది సహాయం పొందుతూ వస్తున్నారు. వారంతా కూడా ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని స్వాగతిస్తున్నారు. కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రిలో ఖరీదైన శస్త్ర చికిత్సలు చేయించుకోలేని తమలాంటి ఎందరో నిరుపేదలకు ఈ పథకం ఓ వరంలా మారిందని అంటున్నారు. ముఖ్యంగా వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతంలో వైద్య సేవలు అంతంత మాత్రమే. శస్త్ర చికిత్సలు చేయించుకోవాలంటే.. లక్షల్లో ఖర్చు పెట్టుకుని బెంగళూరు, బళ్ళారి, అనంతపురం వంటి ప్రాంతాలకు తప్పక వెళ్లాల్సిందేనని చెబుతున్నారు. వడ్డీ పై అప్పులు చేసి ఇబ్బంది పడుతున్న తమలాంటి వారందరికీ ఎమ్మెల్యే సిఫార్సుతో అందుతున్న సహాయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరు వచ్చిన వారిని ఆదరిస్తూ... వారందరి సమస్యలు వింటూ... గొప్ప మనసుతో అవసరమైన సాయం చేయడానికి ముందుకు వస్తున్న ఎమ్మెల్యే కాలవ శీనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.
సమాజంలో మరెంతో మంది జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వెలుగులు నింపాలని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నారు

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?






కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘా□ు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..
చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.
ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.
టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.
శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మొటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.
పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50




## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..
ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.
అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.
పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.
నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com